ప్రాణ భయంతోనే ప్రాణం తీశారు

- ఉత్తరప్రదేశ్ వాసి హత్య కేసు వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘుచందర్

మాట్లాడుతున్న డీఎస్పీ రఘుచందర్

ధర్మపురి, డిసెంబర్ 22: ముంబైలో షూటర్‌గా పేరొందిన రాహుల్ సూర్యప్రకాశ్ సింగ్‌తో ప్రాణ భయం ఉందనే ధర్మపురికి తీసుకు వచ్చి బండరాళ్లతో మోది కడతేర్చారని డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. ధర్మపురి మండలం నేరెళ్ల అటవీ ప్రాంతంలో రాహుల్ సూర్యప్రకాశ్ సింగ్ మృతదేహాన్ని దహనం చేసిన ప్రదేశాన్ని ఆదివారం ఆయన పరిశీలించి, ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విలేకరులతో మాట్లాడారు. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మెరుగు లక్ష్మణ్, కమలాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల గోపాల్ మిత్రులు. మెరుగు లక్ష్మణ్ కొద్ది రోజులుగా బాధతో ఉంటుండగా, గమనించిన గోపాల్ సమస్యను అడిగి తెలుసుకున్నాడు. తన కుటుంబసభ్యురాలిని నేరెళ్లకు చెందిన ఓ వ్యక్తి కొద్ది రోజులుగా వేధిస్తున్నాడని, పలుమార్లు మందలించినప్పటికీ ఆయన తీరులో మార్పు రావడంలేదని వాపోయాడు. వేధించే వ్యక్తిని హత్య చేయించాలని ఇద్దరూ అనుకున్నారు. ఈ క్రమంలో గోపాల్ మిత్రుడైన ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాహుల్ సూర్య ప్రకాశ్‌సింగ్ అనే షూటర్‌కు సమస్యను వివరించి రూ.4 లక్షల సుపారి మాట్లాడారు. కానీ, కొన్ని రోజుల తర్వాత హత్య చేయాల్సిన అవసరం లేదని, కాంట్రాక్ట్ మాట్లాడిన నేరెళ్ల గోపాల్, మెరుగు లక్ష్మణ్ చెప్పారు. దీంతో రాహుల్ సూర్యప్రకాశ్ సింగ్ హత్య చేసినా చేయకున్నా ఒప్పందం ప్రకారం రూ. 4 లక్షలు ఇయ్యాల్సిందేనని, లేదంటే మీ తండ్రిని చంపుతానని గోపాల్‌ను బెదిరించసాగాడు. దీంతో ప్రాణ భయం ఉందని భయపడిన గోపాల్ సదరు షూటర్‌ను నమ్మించి ముంబై నుంచి ధర్మపురికి రప్పించాడు. ఈనెల 13న రాత్రి సమయంలో రాహుల్ సూర్యప్రకాశ్‌ను పథకం ప్రకారం నేరెళ్లకు చెందిన గండికోట శేఖర్ సహకారంతో నేరెళ్ల అటవీ ప్రాంతంలో ఉన్న సాంబశివుడి గుడి వద్దకు కారులో తీసుకువచ్చారు. గుడి సమీపంలో గోపాల్, శేఖర్, రాహుల్ సూర్యప్రకాశ్ మద్యం సేవించారు. శేఖర్ రాహుల్ సూర్యప్రకాశ్‌ను మాటల్లో పెట్టాడు. అప్పటికే పన్నిన పన్నాగం ప్రకారం గోపాల్ పక్కకు వెళ్లి పెద్ద బండరాయిని తీసుకొని సూర్యప్రకాశ్ తలపై మూడుసార్లు బలంగా మోది చంపాడు. అక్కడి నుంచి మృతదేహాన్ని కారులో వేసుకొని నేరెళ్ల-బట్టపల్లి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి కట్టెలు పోగు చేసి పెట్రోల్ పోసి దహనం చేశారని వివరించారు. పోలీసులు విచారణ ముమ్మరం చేయడంతో నిందితులు స్వయంగా వచ్చి లొంగిపోయారని తెలిపారు. కాగా, యూపీలోని సూర్యప్రకాశ్ కుటుంబసభ్యులకు సమాచారం అందించామన్నారు. ఇక్కడ సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

తైక్వాండో పోటీల విజేతకు పతకం అందజేస్తున్న జిల్లా క్రీడల అధికారి రవికుమార్

తైక్వాండో, కరాటే పోటీలు

జగిత్యాల టౌన్/రూరల్, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో సీఎం కప్ పోటీల్లో భాగంగా ఆదివారం తైక్వాండో, కరాటే పోటీలు నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్, పేట రాష్ట్ర కార్యదర్శి పడాల కృష్ణప్రసాద్, పీడీ అజయ్ బాబు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ గందె సంతోష్‌కుమార్, జిల్లా ప్రెసిడెంట్ గంగరావు, డాక్టర్ భీమేశ్, తైక్వాండో అసోసియేషన్ కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల సెక్రటరీలు ఎస్ సంతోష్, రాజేందర్, సెక్రటరీ ఎన్ సతీశ్‌కుమార్, ఆరుముల్ల పవన్, ప్రవీణ్, మర్రిపల్లి శ్రీనివాస్, లింగయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు. అలాగే, కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఆత్యా పాత్యా ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం అనిల్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, పేట సెక్రటరీ సుంకి అశోక్, ఆత్యా పాత్యా జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్, సెక్రటరీ కొక్కుల రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి పొందాలి

వెల్గటూర్, డిసెంబర్ 22: యువత స్వయం ఉపాధి పొందాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. వెల్గటూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త ఏర్పాటు చేసిన హోటల్‌ను ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇటీవల ఏర్పాటు చేసిన ఫూట్‌వేర్ షాప్‌కు వెళ్లి, దుకాణ యజమాని మూగల సత్యంను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, జూపాక కుమార్, కునమల్ల లింగయ్య, రంగు తిరుపతి, ఎర్రోళ్ల మహేశ్, జగదీశ్వర్ గౌడ్, తదితరులున్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

మెట్‌పల్లి, డిసెంబర్ 22: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆదివారం ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించగా, సీఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కన్నం తిరుపతి, హరీశ్, రాకేశ్, సయ్యద్ సమీనా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లిలో వరి నారు తీస్తున్న మహిళా రైతులు

ఊపందుకున్న వరి నాట్లు

పెగడపల్లి, డిసెంబర్ 22: పెగడపల్లి మండలంలో వరి నాట్లు ఊపందుకున్నాయి. మండలంలోని నందగిరి, ఐతుపల్లి గ్రామాలు మినహా మిగిలిన గ్రామాల్లో ఎస్సారెస్పీ నీటితో పంటలు సాగు చేస్తారు. కాగా, బావుల్లో నీళ్లు ఉన్న రైతులు ప్రస్తుతం వరి నాటు వేస్తున్నారు. మండలంలో యాసంగిలో సుమారు 20 వేల ఎకరాల్లో వరి సాగు చేసే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ తెలిపారు. ఎస్సారెస్పీ కాలువల కింద ఆయకట్టు రైతులు నీళ్లు లేక వరి నార్లు పోయలేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాలువలకు వెంటనే నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రశ్న పత్రాలను విడుదల చేస్తున్న పాఠశాల నిర్వాహకులు

ఎంఎంటీహెచ్-2024కు స్పందన

జగిత్యాల, డిసెంబర్ 22: జగిత్యాలలోని మానస స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎంఎంటీహెచ్-2024 (మానసాస్ మ్యాథ్స్ టాలెంట్ హంట్) పరీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 2156 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మానస స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, రజిత రావు మాట్లాడుతూ, ఇలాంటి గణిత పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడుతాయని తెలిపారు. ఈ నెల 24న ఫలితాలు ప్రకటించి, విజేతలకు రూ. 25 వేల నగదు, 50 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్ రావు, మౌనిక రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణిత దినోత్సవం

జగిత్యాల, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. కాగా, గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఈనెల 15న జ్యోతి గణిత ఒలింపియాడ్-2024 పరీక్ష నిర్వహించారు. 2000కు పైగా విద్యార్థులు హాజరు కాగా, ఫలితాలను ఆదివారం విడుదల చేశారు. ఇందులో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులు, తర్వాత స్థానంలో ఉన్న ఐదుగురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న హరిచరణ్ రావు

కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం సరికాదు

కథలాపూర్, డిసెంబర్ 22: తెలంగాణ అభివృద్ధి కోసం ఫార్ములా ఈ-రేస్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత మాజీ మంత్రి కేటీఆర్‌దేనని, ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టడం సరికాదని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు. కథలాపూర్‌లో ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారనే అక్కసుతో కేసులు బనాయించారని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బద్ధం మహేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

కొడిమ్యాల: గ్రామస్తులతో వైద్య సిబ్బంది

కొడిమ్యాల, డిసెంబర్ 22: మండలంలోని గౌరాపూర్ గ్రామంలో ఆదివారం కరీంనగర్‌కు చెందిన మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు శ్రీకాంత్ 120 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, బండ భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజయ్య, మ్యాక రమేశ్, శ్రీను, నాగభూషన్‌రెడ్డి, తదితరులున్నారు.

జగిత్యాల, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో ఆదివారం రెనే దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి హాజరై మాట్లాడుతూ, వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. శిబిరంలో వైద్యులు పలువురికి వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కౌన్సిలర్ లత-జగన్, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ స్వామి, డాక్టర్ అజయ్‌కృష్ణ, నర్సింగ్ స్టాఫ్ రామ కృష్ణ, ప్రభాకర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌతంరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో సర్కారు విఫలం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 22: దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దివ్యాంగుల సంఘం జిల్లా నాయకుడు అస్గర్ మహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రతి నెలా రూ. 6 వేలు, చేయూత పథకం కింద రూ. 4 వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

కొనసాగిన సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

జగిత్యాల, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం కొనసాగింది. సమగ్ర శిక్షా ఉద్యోగులు పట్టణంలో బైక్ ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు.

ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయి పురస్కారం

ప్రశంసా పత్రం అందుకుంటున్న రాంప్రసాద్

కోరుట్ల, డిసెంబర్ 22: గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశోధన పోటీల్లో కోరుట్లకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాంప్రసాద్ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్నారు. 6 నుంచి పదో తరగతుల గణిత బోధనలో ఉపయోగపడే 'డిజిటల్ వనరులు, యాప్' అంశంపై రాంప్రసాద్ రూపొందించిన పరిశోధన పత్రం రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. కాగా, ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారావు, స్కూల్ డైరెక్టర్ రమేశ్, గణిత విభాగం ప్రొఫెసర్లు సురేశ్‌బాబు, రాంబాబు, రంగాచారి చేతుల మీదుగా పురస్కారాన్ని రాంప్రసాద్ అందుకున్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

కోరుట్ల, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలో పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. పట్టణానికి చెందిన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపి బ్లూ, గ్రీన్, ఎల్లో, ఆరెంజ్ బెల్టులు సాధించారు. విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు అబ్దుల్ మొయిజ్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పవన్, శ్రీనివాస్ అభినందించారు.

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, డిసెంబర్ 22: సీపీఐ శతాబ్ది ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు పిలుపునిచ్చారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో ఆదివారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను వారు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేశ్, మౌలానా, ముక్రం, రాధ, మహేశ్, రామయ్య, శ్రీహరి, గంగాధర్, రాంబాబు, వంశీ కృష్ణ, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రీ క్రిస్మస్ వేడుకలు

కోరుట్ల, డిసెంబర్ 22: పట్టణ శివారులోని జీసస్ క్రైస్ట్ బిలీవర్స్ చర్చిలో ఆదివారం ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా చర్చిలోని సండే స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఎగ్జామ్స్ ప్యాడ్ అందజేశారు. ఇక్కడ ఫాస్టర్ సురేందర్, విశ్రాంత ఉపాధ్యాయుడు సత్యమూర్తి, అంజయ్య, కరుణాకర్, నాగరాజు, జాన్సన్, అంకమరావు, సాయికుమార్, సుస్మిత తదితరులున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 22: జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన ఎడెల్లి మారుతి ఈశ్వరయ్య, రాజేశం, గంగాధర్ ముగ్గురు అన్నదమ్ములు. కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మల్లన్న పేట జాతరకు వెళ్లారు. కాగా, ముగ్గురు అన్నదమ్ములకు సంబంధించిన ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు అంటుకున్నాయి. ఇంట్లో భద్రపరిచిన రూ. రెండు లక్షల నగదు, ఆరు తులాల బంగారం, బట్టలు, ఇతర సామగ్రి కాలిపోయాయి. మంటలు వ్యాపించడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్, డిసెంబర్ 22: ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ కోరారు. మండల కేంద్రంలోని కనక సోమేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ఆయన అయ్యప్ప దీక్షాపరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ, శబరి యాత్ర కోసం ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయని, అయ్యప్ప దీక్షాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, మల్లాపూర్ మండల కేంద్రం నుంచి గురుస్వామి ఏలేటి నర్సారెడ్డి, స్వాముల బృందం శబరియాత్రకు బస్ బుకింగ్ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతు దంపతులకు అవార్డు

సారంగాపూర్, డిసెంబర్ 22: గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం యాదగిరిగుట్టలో నిర్వహించిన జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన బండారి వెంకటేశ్-విజయ దంపతులు పుడమిమిత్ర పురస్కారం అందుకున్నారు. వెంకటేశ్ దంపతులను పలువురు రైతులు అభినందించారు.


వెంకటేశ్-విజయ దంపతులకు పుడమిపుత్ర అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

పెగడపల్లి, డిసెంబర్ 22: మండలంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 23 గ్రామాల్లో 216 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. వారు ఎలాంటి అభ్యంతరాలు తెలుపకపోవడంతో మండలంలో 216 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, కలెక్టర్‌కు నివేదికను సమర్పించినట్లు వివరించారు. మండలంలో మొత్తం 35607 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 18360 మంది మహిళలు, 17247 మంది పురుషులు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

పిరమిడ్ ట్రస్ట్‌కు విరాళం

మారుతీనగర్, డిసెంబర్ 22: హైదరాబాద్‌లోని పిరమిడ్ ట్రస్టుకు మెట్‌పల్లి పట్టణంలోని సాయిదత్త పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకురాలు నారోజి రమాదేవి ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం రూ.1,63,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిదత్త పిరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

జగిత్యాల, డిసెంబర్ 22: అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా క్షమాపణ చెప్పాలని జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాలలోని తహసీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యుడు దుమాల రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు బొల్లి శేఖర్, బొల్లంపల్లి సంపత్‌కుమార్, దుమాల గంగాధర్, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గంగాధర నరేశ్, అడ్వకేట్ మహేశ్, అర్బన్ మండల గౌరవాధ్యక్షుడు బిరుదుల గంగారాం, దుబ్బ లింగయ్య, దుమాల కిశోర్, శశిధర్, ఖలీం, సంగెపు ముత్యం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దొంగమల్లన్న స్వామి ఆలయంలో పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, డిసెంబర్ 22: గొల్లపల్లి మండలంలోని దొంగ మల్లన్న స్వామి వారిని ఆదివారం పలువురు నాయకులు దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ధర్మపురి ఎమ్మెల్యే, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని, ఆలయంలో పూజలు చేశారు. ఎత్తు బంగారం (బెల్లం) తూకం వేసి పంచి పెట్టారు. అలాగే, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిషాంత్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పోరుమల్లలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి, డిసెంబర్ 22: మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన ఏలేటి సంజీవ్, నల్ల మధు నానమ్మ, బేతి సత్తయ్య మామ, కట్లకుంట గ్రామానికి చెందిన సయ్యద్ జానీ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులను ఆదివారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. అలాగే, కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్న రొండి గంగారెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మిట్టపెల్లి భూమారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, షేక్ హైమద్, అజీమ్, ప్రభాకర్, అజిత్‌రావు, గంగారెడ్డి, అభిలాష్, కృష్ణ, లక్ష్మీరాజం, ఆదిరెడ్డి, అశోక్ తదితరులున్నారు.

వైద్య వృత్తి పవిత్రమైనది

కేమాగ్స్ నూతన కార్యవర్గ సభ్యులు

కోరుట్ల, డిసెంబర్ 22: వైద్య వృత్తి పవిత్రమైనదని, ప్రాణం పోసేది దేవుడైతే ప్రాణాలను నిలబెట్టేవారు వైద్యులని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, ఆర్డీవో నక్క శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కోరుట్ల, మెట్‌పల్లి అబ్‌స్ట్రేషన్, గైనకాలజిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా (కేమాగ్స్) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వైద్యులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గైనిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమెన్ ప్రొటేషన్స్ సెల్ ఏర్పాటు చేసి మహిళలకు అండగా ఉండేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గైనకాలజిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్యదర్శి అరుణ సుమన్, కోరుట్ల, మెట్‌పల్లి ఐఎంఏ అధ్యక్షులు రేగొండ రాజేశ్, గంగాసాగర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ అనూప్‌రావు, కేమాగ్స్ అధ్యక్షురాలు స్వీతి అనూప్‌రావు, కోరుట్ల, మెట్‌పల్లికి చెందిన వైద్యులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ హాజరు

మేడిపల్లి, డిసెంబర్ 22: భీమారం మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు సుధవేని గంగాధర్-లత దంపత